# <u>పత్రికా ప్రకటన</u>

**తేది. 01.02.2018.**

## <u>ఇంటి తాళాలు పగులగొట్టి, బైకు దొంగతనాలు మరియు స్నాచింగ్‌కు పాల్పడిన నలుగురు నిందితుల అరెస్ట్</u>

***వారి వద్దనుండి సుమారు రూ.18 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం***

ది.14.01.2018న పటమట హైస్కూలు రోడ్డులో రైతుబజార్ వెనుక మారుతీ కాలనీలో రాత్రి సమయంలో ఒక ఇంట్లో జరిగిన దొంగతనం కేసును అన్ని కోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేసిన సిసిఎస్ పోలీసులు, అతి తక్కువ వ్యవధిల్లో దొంగతనానికి పాల్పడిన నలుగురు నిందితులను గుర్తించి ఈ కేసును సమర్ధవంతంగా ఛేధించడం జరిగింది. నిందితులను ది.01.02.2018న విజయవాడ చిట్టినగర్, కలరా హాస్పటల్ ఎదురుగా అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి **<u>మొత్తం సుమారు రూ.18 లక్షల విలువైన 558 గ్రాముల బంగారం మరియు 2.4 కేజీల వెండి, ఒక ల్యాప్‌ట్యాప్, వీడియో కెమేరా మరియు దొంగిలించి దొంగతనాలకి ఉపయోగించిన ఒక బైకును స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

<u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>

1) విశాఖపట్నం జిల్లాకు చెందిన చింతల పురుషోత్తం అలియాస్ అఖిల్, అచ్యుత్ (23)
2) విజయవాడ కలరా హాస్పటల్ సమీపానికి చెందిన మహతి బాలదుర్గా ప్రకాష్ అలియాస్ బాలు (20)
3) విజయవాడ చిట్టినగర్‌కు చెందిన షేక్ జాని బాషా అలియాస్ జానీ (20)
4) కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన నారగాని హరీష్ అలియాస్ బుడ్డి (22)

విశాఖపట్నం జిల్లా గాజువాక సెంటర్‌కు చెందిన చింతల పురుషోత్తం అలియాస్ అఖిల్ (23), విజయవాడ కలరా హాస్పటల్ ప్రాంతంలో నివసించే మహతి బాలదుర్గాప్రకాష్ అలియాస్ బాలు (20), విజయవాడ చిట్టినగర్‌కు చెందిన షేక్ జానిబాషా (20) మరియు కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన నారగాని హరీష్ అలియాస్ బుడ్డి (22)లు నలుగురు పాత నేరస్థులు కాగా నలుగురు నిందితులపై విజయవాడతో పాటు విశాఖపట్నం, కృష్ణాజిల్లా, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలో నేరాలు కలవు మరియు చింతల పురుషోత్తం అలియాస్ అఖిల్‌కు విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో సుమారు 48 కి పైగా వివిధ నేరాలకు సంబంధించి కేసులు నమోదై ఉన్నాయి.

### <u>1) విశాఖపట్నం జిల్లాకు చెందిన చింతల పురుషోత్తం అలియాస్ అఖిల్, అచ్యుత్ (23)</u>

నిందితుల్లో పురుషోత్తం పాతనేరస్తుడు ఇతుడు బైకు రేసులు, బైకుపై విన్యాసాలు చేస్తు ఒంటరిగా వెళ్ళుతున్న మహిళ మెడలోని చైను లాకుని వెళ్ళతాడు మరియు ఇంటికి తాళాలు వేసిన ఇళ్ళను గమనించి దొంగతనానికి పాల్పడతాడు. ఇతనిపై విశాఖపట్నం మరియు విజయనగరం జిల్లాలో ఇళ్ళ దొంగతనాలు మరియు మోటారు సైకిళ్ళు, దారిదోపిడిలు, ఛైన్‌స్నాచింగ్ నేరాలపై సుమారు 48కి పైగా కేసులు నమోదై నమోదు కాగా, వాటిల్లో మోటారు సైకిళ్ళ దొంగతనాలు-21, స్నాచింగ్‌లు-8, రాత్రి ఇళ్ళ దొంగతనాలు-18 మరియు రేప్ కేసు-1 ఉన్నాయి. నిందితుడిపై విశాఖపట్నం జిల్లా గాజువాక పోలీస్‌స్టేషన్‌లో సస్పెక్ట్ షీటు నమోదై ఉంది. వీటితో పాటు చింతల పురుషోత్తం మరియు హరీష్‌లతో కలసి విశాఖపట్నంలో గాజువాక ప్రాంతంలో మోటారు సైకిళ్ళ దొంగతనాలు-2 మరియు గుంటూరు జిల్లా మంగళగిరి ప్రాంతంలో చైన్‌స్నాచింగ్-1 నేరంతో పాటు గుడివాడ, తెనాలి మరియు శ్రీకాకుళం ప్రాంతాలలో నేరాలకు పాల్పడటం జరిగింది.

### <u>2) విజయవాడ చిట్టినగర్‌కు చెందిన షేక్ జాని బాషా అలియాస్ జానీ (20)</u>

నిందితుల్లో షేక్ జానిబాషా పాత నేరస్తుడు ఇతడు బైకు రేసులు, బైకుపై విన్యాసాలు చేస్తూ ఒంటరిగా వెళ్ళుతున్న మహిళల మెడలోని బంగారు గొలుసులను లాక్కుని వెళ్ళతాడు. ఇతనిపై ఇళ్ళ దొంగతనాలు, బైక్ దొంగనాలు మరియు దారి దోపిడీలకు సంబంధించి విజయవాడ మరియు విశాఖపట్నం జిల్లాల్లో సుమారు 9కి పైగా కేసులు నమోదు కాగా వీటిల్లో విజయవాడలో రోబరీపై-1 మరియు హత్యాయత్నంపై-1 కేసు మరియు విశాఖపట్నంలో రోబరీపై-3, మోటారు సైకిళ్ళు-3 మరియు స్నాచింగ్-1 కేసులుగా ఉన్నాయి.

*(మిగతాది 2వ పేజీలో ...)*

**3) విజయవాడ చెందిన మహతి బాలదుర్గా ప్రకాష్ అలియాస్ బాలు (20)**

నిందితుల్లో బాలదుర్గా ప్రకాష్ పాత నేరస్తుడు పొలిటికల్ పార్టీల వారికి ఒప్పందం ప్రకారం కిరాయికి ర్యాలీలకు నాయకత్వం వహిస్తాడు. అలాగే నిందితుడిపై ఇళ్ళ దొంగతనాలు, దారిదోపిడీలు, క్రికెట్ బెట్టింగ్‌లకు సంబంధించి విజయవాడ మరియు విశాఖపట్నం జిల్లాలో కేసులు ఉన్నాయి. నిందితుడిపై విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ర్యాబరీ కేసులు-2, డెకాయిటీ-1, స్నాచింగ్-1, హత్యాయత్నం కేసు-1 మరియు మోటారు సైకిల్ దొంగతనం కేసు-1 మొత్తం 7 కేసులు ఉన్నాయి. అలాగే విశాఖపట్నంలో రోబరీ-3, మోటారు సైకిళ్ళ దొంగతనాలు-3 మరియు స్నాచింగ్-1 మొత్తం 7 కేసులు ఉన్నాయి. నిందితుడు బైక్ రేసులు, బైకుపై విన్యాసాలు చేస్తూ మంగళగిరి, తెనాలి పరిసర ప్రాంతాలలో పైవారితో కలసి ఒంటరిగా వెళుతున్న మహిళల మెడలోని చైన్ దొంగతనాలకు పాల్పడ్డాడు.

**4) కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన నారగాని హరీష్ అలియాస్ బుడ్డి (22)**

నిందితుల్లో నారగాని హరీష్ అలియాస్ బుడ్డి పాత నేరస్తుడు. ఇతడు బైకులను అవలీలగా దొంగిలించడంతో పాటు స్నాచింగ్ చేసిన తరువాత బైకును నడుపుటలో ప్రసిద్దుడు. ఇతని పై స్నాచింగ్‌లు మరియు బైకు దొంగతనాలకు సంబంధించి గుడివాడ, శ్రీకాకుళం మరియు విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో పలు కేసులు నమోదై ఉన్నాయి. ఇతడు గతంలో తన పాత నేర చరిత్ర కలిగిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన పేసుపాటి హెమంత్‌తో కలసి చైన్ స్నాచింగ్‌లకు పాల్పడేవాడు. ప్రస్తుతం పైవారితో కలసి తెనాలి, విజయవాడ గుడివాడ, శ్రీకాకుళంలో చైన్ స్నాచింగ్‌లు మరియు విశాఖపట్నం జిల్లాలో రెండు బైకు దొంగతనాలు చేసినాడు. పైనేరాలతో పాడు విజయవాడ పటమట మారుతీ కాలనీలో చేసిన ఇంటి దొంగతనం కేసులో దొంగిలించిన చోరీ సొత్తును ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టినాడు.

పై నిందితులు గతంలో చేసిన నేరాలకు సంబంధించి అరెస్ట్ అయి విశాఖపట్నం జైల్లో శిక్ష అనుభవించే సమయంలో పురుషోత్తం, బాలదుర్గా ప్రకాష్, జానిబాషా మరియు హరీష్‌లకు పరిచయం ఏర్పడింది. తేలిగ్గా డబ్బు సంపాదించి జల్సాలు చేయడానికి దొంగతనాలను మార్గంగా ఎంచుకున్న నలుగురు నిందితులు విశాఖపట్నం జైలు నుండి బయటకు వచ్చిన అనంతరం తిరిగి నేరాలు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో ది.14.01.2018న రాత్రి సుమారు 2.30 గంటల సమయంలో పటమట హైస్కూలు రోడ్డులో రైతుబజార్ వెనుక మారుతీ కాలనీలో తాళం వేసి ఉన్న ఒక ఇంటిని గమనించి, ఇళ్ళ తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించి, ఇంట్లో బీరువాలో ఉన్న బంగారం మరియు వెండి వస్తువులను చోరీ చేసి అక్కడి నుండి పారిపోవడం జరిగింది.

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సి.సి.ఎస్ పోలీసు వారు అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులను గుర్తించడమైనది.

ఈ నేపథ్యంలో ది.01.02.18న విజయవాడ చిట్టినగర్, కలరా హాస్పటల్ ఎదురుగా అనుమానాస్పదంగా తచ్చాడుతున్న నలుగురు వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేసి, వారి వద్దనుండి రూ.18 లక్షలు విలువ చేసే 558 గ్రాముల బంగారం, 2.4 కేజీల వెండిని, ల్యాప్ టాప్, వీడియో కెమేరాను మరియు దొంగిలించి దొంగతనానికి ఉపయోగించిన ఒక బైకును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

కార్యక్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు, లా అండ్ ఆర్డర్-2 డిఐజి శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్, క్రైమ్ ఎ.డి.సి.పి శ్రీమతి షేక్ ష్రీన్ బేగం గారు, క్రైమ్ ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్స్, ఎస్.ఐలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--